

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ
USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 79 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిళ్ల మోహన్ | శనివారం 30 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

సైబర్ నేరాలపై సీఎం కఠిన హెచ్చరిక

డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి

- డిజిటల్ అరెస్ట్ మోసాలపై కఠిన చర్యలకు సీఎం ఆదేశం
- సైబర్ నేర రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యం
- 'ఏపీ సైబర్ గార్డ్' వ్యవస్థ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం
- మంగళగిరిలో అత్యాధునిక సైబర్ వార్ రూం ఏర్పాటు
- సైబర్ ఫిర్యాదులపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా సైబర్ పెట్రోలింగ్‌కు ప్రాధాన్యం
- మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు గడువు విధించాలని ఆదేశం
- ఆర్టీసీ బలోపేతం, ఈవీ బస్సులపై సమీక్ష నిర్వహణ
- పాజెక్టుల పూర్తి గడువుపై చంద్రబాబు ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

"డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు శాఖను ఆదేశించారు. ఏళ్ల తరబడి కష్టపడి దాచుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటుంటే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ పరిస్థితిని అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సైబర్ నేర రహితంగా మార్చడమే లక్ష్యమని, ఏపీ ప్రజలను మోసం చేస్తే తప్పించుకోలేమనే భయం నేరగాళ్లకు కలగాలని ఆయన హెచ్చరించారు. సచివాలయంలో సైబర్ నేరాల కట్టడిపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సైబర్ నేరాలను సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు శాఖ 'ఏపీ సైబర్ గార్డ్' పేరుతో ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దీనికి సంబంధించిన కార్యాచరణను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఆరు స్తంభాల (6 పిల్లర్స్) ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్‌బోర్డ్, టెక్నాలజీ-ఏఐ వినియోగం, పోలీసులకు శిక్షణ, 3-టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటివి ఉంటాయని పేర్కొన్నారు. మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్'లో అత్యాధునిక సదుపాయాలతో రాష్ట్రస్థాయి సైబర్ వార్ రూం ఏర్పాటు చేస్తున్నామని, ఇది 30 రోజుల్లో అందుబాటులోకి వస్తుందని డీజీపీ తెలిపారు. సైబర్ మోసంపై ఫిర్యాదు అందిన వెంటనే 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, గోల్డెన్ అవర్ టైంలో స్పందించి బాధితుల డబ్బు బదిలీ కాకుండా చూడాలని సీఎం సూచించారు. ఇందుకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. పోలీసు పెట్రోలింగ్ తరహాలోనే 'సైబర్ పెట్రోలింగ్' కూడా నిరంతరం జరగాలని చంద్రబాబు అన్నారు. నేరం జరగకముందే ప్రజలను అప్రమత్తం చేయడంపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మోసాలపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి వీబశ్రీవనబత్‌వతీ:ూ× వంటి టెక్నాలజీలను వాడతామని, ఏడాదిలో 500 మంది పోలీసు అధికారులకు శిక్షణ ఇస్తామని డీజీపీ వివరించారు. 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు, 4 ప్రాంతీయ హబ్‌లు ఏర్పాటు చేసి నేరాలకు

యువతను ఇలా నిరాశపరచకూడదు

- పేపర్ లీక్‌తో యువత తీవ్రమానసిక క్షోభ అనుభవిస్తోందన్న సుప్రీంకోర్టు
- పేపర్ లీకేజీ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ
- అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి

జాతీయం, ఉష శ్రీ

ఎన్నో ఆశలతో 'నీట్' పరీక్ష రాసిన యువతను ఇలా నిరాశపరచకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో జరిగిన లీకల నుంచి గుణపాఠం నేర్చుకోలేదంటూ గతవారం కేంద్ర సంస్థ ఎన్టీఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా, నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం వల్ల యువత తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తోందని వ్యాఖ్యానించింది.

అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ: ఈ ఏడాది మే 3వ

'ఈగిల్ టీమ్' పేరిట విధులు

- తెలంగాణలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు
- హైడ్రా సంస్థలో... కబ్జాల తొలగింపు విధుల్లో నియామకం
- 'హైడ్రా ఈగిల్ టీమ్' పేరుతో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ
- ఈ ఉద్యోగం తమకు గౌరవం, ఆత్మవిశ్వాసం ఇచ్చిందని వెల్లడి
- వారి పనితీరుపై అధికారుల ప్రశంసలు

తెలంగాణ, ఉష శ్రీ :

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు

తుది నిర్ణయం తీసుకోబోతున్నాం

- ఇరాన్ అణ్వాయుధాలను ఎప్పటికీ కలిగి ఉండరాదని స్పష్టం
- హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని డిమాండ్
- ఒప్పందంలో ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవని వెల్లడి
- ఈ పరిణామాలు భారత్ ఇంధన భద్రతకు అత్యంత కీలకం

అంతర్జాతీయం, ఉష శ్రీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో ఒక కీలక ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకోబోతున్నట్టు సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయబోమని హామీ ఇవ్వడంతో పాటు, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం వంటి కఠిన షరతులను శుక్రవారం ఆయన నిర్దేశించారు. ఈ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించిందా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వనప్పటికీ, తుది నిర్ణయం కోసం వైట్‌హౌస్‌లోని సిచ్యుయేషన్ రూమ్‌లో సమావేశమవుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్టులో ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని లేదా బాంబును కలిగి ఉండరాదని ఈ

మిగతాది 2 లో...

భారీ విద్యుత్ కారిడార్

- రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ప్రతిపాదనలు
- 18 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా ప్రణాళిక
- ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశం
- పీఎం సూర్యఘర్ పథకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని సీఎం సూచన
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో కలిసి పనిచేయాలని నిర్ణయం

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, దానిని సమర్థంగా గ్రిడ్‌కు అనుసంధానించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా, సుమారు రూ.22 వేల కోట్ల వ్యయంతో 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ శాఖ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్, విద్యుత్ సరఫరా, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద చేపట్టనున్న చర్యలపై సీఎం ఆరా తీయగా, అధికారులు పూర్తి వివరాలు అందించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 18 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7 గిగావాట్ల పంప్డ్

సైబర్ నేరాలపై సీఎం కఠిన హెచ్చరిక

అడ్డుకట్ట వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పూర్తికి గడువు విధించండి: సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు: రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదని, వాటి పూర్తికి కచ్చితమైన కాలపరిమితి నిర్దేశించుకుని పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్టీసీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులతో పాటు దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల పనులపైనా చర్చించారు. "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవ తేదీలు ప్రకటించాం. పెద్ద పరిశ్రమలను 18 నెలల్లోగా ఉత్పత్తి ప్రారంభించాలని చెబుతున్నాం. అదే తరహాలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను పూర్తి చేయాలి. దశాబ్దాల తరబడి జాప్యం చేయడం సరైన విధానం కాదు" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, నిధుల సమీకరణ, టెండర్ల ప్రక్రియ వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఆర్టీసీపై జరిగిన సమీక్షలో, సంస్థ ఆస్తులను సద్వినియోగం చేసుకుని, బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈవీ బస్సుల కొనుగోళ్లపై కూడా అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తుది నిర్ణయం తీసుకోబోతున్నాం

ఒప్పందంలో భాగంగా అంగీకరించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ఇంధన సరఫరాలకు కీలకమైన హర్మూజ్ జలసంధిని ఎలాంటి రుసుములు లేకుండా, నౌకల రాకపోకలకు తక్షణమే తెరవాలని డిమాండ్ చేశారు. అమెరికా నావికాదళ దిగ్బంధనం కారణంగా జలసంధిలో చిక్కుకున్న నౌకలు ఇకపై తమ ప్రయాణాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. జలసంధిలో అమర్చిన మైన్‌లను ఇప్పటికే తొలగించామని, మిగిలిన వాటిని ఇరాన్ తొలగిస్తుందని పేర్కొన్నారు. సుమారు 11 నెలల క్రితం అమెరికా బీ2 బాంబర్ దాడి వల్ల పర్వతాల కింద కూరుకుపోయిన 'అణు ధూళి'గా పేర్కొంటున్న ఇంధన పదార్థాన్ని వెలికితీసి నాశనం చేస్తామని ట్రంప్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇరాన్, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) సహకారంతో అమెరికా నిర్వహిస్తుందని వివరించారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. అంతగా ప్రాధాన్యం లేని ఇతర అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పినప్పటికీ, వాటి వివరాలను వెల్లడించలేదు. హర్మూజ్ జలసంధికి సంబంధించిన ఏ పరిణామమైనా ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, భారత్ తన ముడి చమురు అవసరాలలో ఎక్కువ భాగాన్ని ఈ ప్రాంతం నుంచే దిగుమతి చేసుకుంటున్నందున, ఇక్కడ జరిగే పరిణామాలు దేశ ఇంధన భద్రత, రవాణా ఖర్చులు, ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరే ఏ ఒప్పందమైనా భారత్‌కు అత్యంత కీలకం కానుంది.

అందరికీ అంకితం చేస్తున్నా

- విజయవంతంగా ముగిసిన టీడీపీ మహానాడు
- తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరిగిన తొలి మహానాడు అన్న లోకేశ్
- టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందన్న లోకేశ్

ఆంధ్రప్రదేశ్ : తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు నిన్న విజయవంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందిస్తూ... మహానాడు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. కోట్లాది మంది టీడీపీ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యానని... తాను ఈ పదవిని చేపట్టిన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని అన్నారు. టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందని చెప్పారు. మహానాడు 2026 విజయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, మీణూ, ×ుణూ, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడును ప్రధాని మోదీ పిలుపుతో, అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని లోకేశ్ తెలిపారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడాన్ని చంద్రబాబు మనకు నేర్పారని... ఆ నేర్పును హైబ్రిడ్ మహానాడుకు ఉపయోగించి విజయవంతం చేశామని చెప్పారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదిక అయిందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిందని... ఇది మహానాడు సాధించిన మరో ఘన విజయమని చెప్పారు.

భారీ విద్యుత్ కారిడార్



స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉంటుందని వివరించారు. ఈ కారిడార్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు, 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొవ్వాక ప్రాంతాల్లో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును కాలపరిమితితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెంచాలి : ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏపీ ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించే లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే పనులు వేగవంతం చేయాలన్నారు. రెస్కో మోడల్‌లో, నెట్ మీటరింగ్ విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే, 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో 'నెట్ జీరో' విధానంలో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

సాంకేతికతతో విద్యుత్ నష్టాలకు చెక్ : దేశంలోనే తొలిసారిగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ సహకారంతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ద్వారా 'డిజిటల్ ట్విన్ గ్రిడ్' రూపొందిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని గుర్తుచేశారు.

సీఎంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం భేటీ : సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రతినిధుల బృందం భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్' (జ4×=) కార్యాచరణపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి అంశాలపై ఈ కేంద్రం అధ్యయనం చేయనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులను జ4×= కార్యాచరణతో అనుసంధానం చేయాలని, ఫలితాలు సాధించేలా పనిచేయాలని ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పే స్థాయికి ఎదగాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యువతను ఇలా నిరాశపరచకూడదు

తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తన పర్యవేక్షణలో నిర్వహించే అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు కేంద్ర విద్యాశాఖతో కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులలో చాలావరకు ఇప్పటికే అమలు చేసినట్లు తెలిపింది. పరీక్ష విధానంలో తాము తీసుకొచ్చిన సంస్కరణలు, భద్రతా మార్పులను కోర్టుకు వివరించింది. ఎన్టీఏ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం 16 కొత్త సీనియర్ పోస్టులను ఏర్పాటు చేశామని, టెక్నాలజీ ఆపరేషన్స్, టెస్ట్ సెక్యూరిటీ పర్యవేక్షణకు ఇద్దరు జాయింట్ సెక్రటరీల స్థాయి అధికారులను అడిషనల్ డైరెక్టర్స్ జనరల్‌గా నియమించినట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయడం, పరీక్ష పూర్తయ్యాక 90 రోజుల పాటు ఫుటేజీని భద్రపరచాలని ఆదేశించినట్లు తెలిపింది. భవిష్యత్తులో నీట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష మోడ్‌లో నిర్వహించాలా లేక పెన్ అండ్ పేపర్ పద్ధతిలోనే కొనసాగించాలా అనే అంశంపై అత్యున్నతస్థాయి కమిటీ సంబంధిత మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి త్వరలో ఓ నిర్ణయం తీసుకోనుందని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఐఐటీ, యూజీసీ, సీబీఎస్ఈ తదితర సంస్థల నిపుణులను ఎగ్జామినేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగస్వామ్యం చేసినట్లు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది.

'ఈగిల్ టీమ్' పేరిట విధులు

నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపాడటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు-ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని హైడ్రా అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. "గతంలో బతుకుదెరువు కోసం అడుక్కునేవాళ్లం. ఎక్కడికి వెళ్లినా హేళన చేసేవారు. పని అడిగితే ముఖం మీదే లేదనేవారు. కానీ, ఇప్పుడు యూనిఫాంలో విధులకు వెళుతుంటే అందరూ మర్యాదగా మాట్లాడుతున్నారు" అని తాన్షి రాయ్ ఆనందంగా చెప్పారు. "అవకాశం ఇస్తే ట్రాన్స్‌జెండర్లు ఏ రంగంలోనైనా రాణించగలరు. హైడ్రాలో మా విధులే దీనికి నిదర్శనం. ఇక్కడ అధికారులు, ఇతర సిబ్బంది మమ్మల్ని సమానంగా చూస్తారు" అని గాయత్రి తెలిపారు. ఈ ఉద్యోగం వల్ల వీరు ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడి, తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 'మేము కూడా సమాజానికి సేవ చేయగలం' అనే ఆత్మవిశ్వాసం వారిలో వెల్లివిరుస్తోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో 100% ప్రవేశాలే లక్ష్యం - జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు.

గిద్దలూరు, ఉషశ్రీ. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు అన్నారు . శుక్రవారం గిద్దలూరు పట్టణంలో ఏర్పాటు చేసిన గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల విద్యా సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆయన మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. బడి వయసు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న నాణ్యమైన విద్యాబోధన, కార్పొరేట్ స్థాయి మౌలిక వసతుల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని డీఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్ల విశిష్టతను తల్లిదండ్రులకు వివరించాలని, మధ్యాహ్న భోజన పథకంలో పాటిస్తున్న ఆహార నాణ్యతా ప్రమాణాలు, పోషకాల గురించి తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ఆధునిక వసతులను చూపిస్తూ అడ్మిషన్ల పెంపుదలకు కృషిచేయాలని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎలా రూపాంతరం చెందాయో తెలియజెప్పాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి: కామరాజ్ హరీష్ మండిపాటు

విజయవాడ, (ఉషశ్రీ)మే 29: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కొత్తపేటలో స్వల్ప వర్షానికే రోడ్లు జలమయమై, విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు జానీ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందడం కూటమి ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. పండగ పూట ఓ నిరుపేద హోంగార్డు కుటుంబంలో విషాదం నెలకొనడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగర మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ సందర్భంగా కామరాజ్ హరీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిసరాల్లో డ్రైనేజీల పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్లే స్వల్ప వర్షానికే భారీగా నీరు నిలిచిపోయిందన్నారు. పోలీస్ స్టేషన్ సైతం నీట మునిగిపోయే పరిస్థితి రావడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రోడ్లపై నడుము లోతు నీరు చేరడం, ఆ నీటిలో విద్యుత్ వైర్లు తెగిపడటం అధికారుల ఘోర నిర్లక్ష్యమని విమర్శించారు. గతంలో కూడా డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. "ప్రతి వరద సమయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎవరో ఒకరు ప్రాణాలు కోల్పోవాల్సిందేనా? ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ సీపీ తరఫున పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

న్యాయం అడిగితే హౌస్ అరెస్ట్ తగదు

- బీసీల అణిచివేతను ఆపాలి
- బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి

కాకినాడ, మే 29(ఉష శ్రీ ప్రతినిధి): న్యాయం చేయాలని అడిగితే హౌస్ అరెస్ట్ చేయడం తగదని తాము ఎటువంటి విధ్వంసం చేసే వాళ్ళు కామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ నూకాలమ్మ గుడి వద్ద ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరిన ఒక వ్యక్తి మృతి చెందాడని వారి కుటుంబానికి న్యాయం చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. సంఘీయులు మృతి చెందిన వ్యక్తికి న్యాయం చేయాలని శుక్రవారం ఆసుపత్రికి తరలించి రావాలని పిలుపు ఇచ్చినట్లు వాసంశెట్టి చెప్పారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెంలోని ఆయన నివాసం వద్ద వాసంశెట్టి మాట్లాడుతూ శుక్రవారం ఆసుపత్రి వద్దకు బయలుదేరిన పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం తగదన్నారు. మృతుడు పిల్లి నానికి ఇద్దరు పిల్లలు, భార్య గర్భంతో ఉందన్నారు. బీసీలకు న్యాయం చేస్తామని, బీసీలు బాక్ బోన్ అని పార్టీలు హామీలు ఇచ్చి గద్దెనెక్కుతున్నాయని తర్వాత వారిని అణిచి వేస్తున్నాయని వాసంశెట్టి అసహనం వ్యక్తం చేశారు. తమను ఆసుపత్రి వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నా మృతుల కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. పిల్లి నాని కుటుంబానికి ఆసుపత్రి, ప్రభుత్వ పరంగా న్యాయం చేసి వారి పిల్లలను కుటుంబాన్ని ఆదుకోవాలని రాజేశ్వర రావు చెప్పారు. మీ కార్యక్రమంలో బీసీ నాయకులు పితాని రాజకుమారి, కట్టా విజయరాజు, ఎస్టి గిరిజన ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుకూర రామకృష్ణ, తాళ్లూరు శ్రీనివాస్, బత్తిన అర్జున, కొప్పిశెట్టి తాతాజీ, వాసంశెట్టి వెంకటరమణ, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో 100% అడ్మిషన్ లక్ష్యంతో ముందుకు సాగాలి - ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.

గిద్దలూరు, ఉషశ్రీ. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని నూతన జిల్లా డీఈవో సామ. సుబ్బారావు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో మరింత విశ్వాసం పెంచేలా అధికారులు కృషి చేయాలని తెలియజేశారు.

కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి: మాజీ మంత్రి వెలంపల్లి

విజయవాడ,(ఉషశ్రీ)మే 29: విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు జానీ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందడం కూటమి ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపేటలో స్వల్ప వర్షానికే రోడ్లు జలమయమవడం, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమవడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. మృతుడు జానీ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వెలంపల్లి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పండగ పూట ఓ నిరుపేద హోంగార్డు కుటుంబంలో విషాదం నింపిన ఈ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే" అని మండిపడ్డారు. నగర మౌలిక వసతులను కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిసరాల్లో డ్రైనేజీల పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్లే స్వల్ప వర్షానికే నీరు నిలిచిపోయిందన్నారు. రోడ్లపై నడుము లోతు నీరు చేరడం, ఆ నీటిలో విద్యుత్ వైర్లు తెగిపడటం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గతంలో కూడా డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినా పాలకుల్లో మార్పు రాలేదని ధ్వజమెత్తారు. "ప్రతి వరద సమయంలో విజయవాడ పశ్చిమలో ఎవరో ఒకరు ప్రాణాలు కోల్పోవాల్సిందేనా?" అని ప్రశ్నించిన వెలంపల్లి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజాపోరాటాలు చేపడతామని హెచ్చరించారు. బాధిత హోంగార్డు జానీ కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కిశోర బాలికల్లో లైంగిక దాడులను ఎదుర్కొనే ధైర్యం పెరగాలి

అమరావతి తాడేపల్లి, (ఉషశ్రీ)మే 29 : తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామంలో శుక్రవారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సరోజిని నాయుడు బాలల పార్లమెంట్ సభ్యులకు "లైంగిక వేధింపుల నివారణపై చైతన్యం పెరగాలి" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ బాలికలపై లైంగిక హింస, గృహ హింస, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, డిజిటల్ మరియు సైబర్ వేధింపులు వంటి అనేక రకాల దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. లైంగిక వేధింపుల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు 'పోక్సో చట్టం-2012' కీలకమైన చట్టమని, బాధితుల హక్కులను పరిరక్షించడంలో ఈ చట్టం పోలీసులకు, న్యాయస్థానాలకు మార్గదర్శకంగా ఉంటుందని వివరించారు. ప్రస్తుతం లైంగిక వేధింపులు ప్రత్యక్ష రూపాల్లోనే కాకుండా మానసిక, వివక్షాపూరిత, ఆన్‌లైన్ వేధింపుల రూపంలో కూడా పెరుగుతున్నాయని చెప్పారు. ఆషా వర్కర్ మేకల విజయకుమారి మాట్లాడుతూ బాలల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో చట్టం చారిత్రాత్మకమని అన్నారు. దేశంలో 18 ఏళ్లలోపు పిల్లలు అధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో బాలలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు అవసరమయ్యాయని తెలిపారు. గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని, అవసరమైతే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల్లో మరింత చైతన్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరోజిని నాయుడు బాలల పార్లమెంట్ సభ్యులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రజా దర్బార్ సేవలు

- ప్రతీ అర్జీ పరిష్కారమే ప్రధాన ధ్యేయం
- ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషాదేవి

రాజవొమ్మంగి, మే 29 (ఉష శ్రీ ప్రతినిధి) అత్యంత పారదర్శకంగా ప్రజాదర్బార్ అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ ఆమె క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు వారి యొక్క సమస్యలు ఆమె దృష్టిలో పెట్టారు. వెంటనే ఆమె చరవాణీలో సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ఆయా పనులు పూర్తి చేసి తనకు చెప్పాలని సూచించారు. మండలం లో విద్యుత్ కష్టాలు, మంచినీటి సరఫరా పై ఆమె దృష్టిలో పెట్టగా వెంటనే సంబంధిత అధికారులు తక్షణే ఆయా పనులు చేసి తనకు తెలియ జేయాలన్నారు. అలాగే పలు చోట్ల మౌళిక సదుపాయాలు కల్పన కోసం వినతులు రాగా ప్రాధాన్యత ప్రకారం చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వేసవికాలం ఎక్కువగా ఉండటంతో సచివాలయ సిబ్బంది గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ లక్ష్యాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కి విచ్చేసిన అర్జీ దారులకు ప్రేమతో ,ఆప్యాయంగా పలకరిస్తూ వారికి అన్ని సదుపాయాలు కల్పించించారు. ప్రజా దర్బార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్లి సీతాంబరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గొర్లి సీతాంబరం తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో, నిబద్ధతతో చురుకుగా పనిచేసిన మంచి కార్యకర్త అని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సీనియర్ కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉండి, ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్రమశిక్షణ గల నాయకుడి మరణం అత్యంత బాధాకరమని పేర్కొని సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం గొర్లి సీతాంబరం భౌతికకాయం మట్టిఖర్చుల నిమిత్తం రూ.10,000/-లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, జెట్టి మధు, బూత్ ఇంచార్జి పెద్దాడ నూకరాజు అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఆకివీడు: (ఉషశ్రీ) మే 29 వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం "ముఖ్యమంత్రి సహాయ నిధి" నుండి మంజూరైన రూ. 22,93,929/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను 52 మంది లబ్ధిదారులకు శాసనసభ డిప్యూటీ స్పీకర్ మరియు ఉండి ఎమ్మెల్యే శ్రీ రఘురామకృష్ణ రాజు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సీఎంఆర్ఎఫ్ పేద రోగులకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా శేషు, వీర శ్వేత, గొంట్ల గణపతి మరియు నాయకులు పాల్గొన్నారు

ప్రజలకు చేరువగా ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం

పెనుగొండ: (ఉషశ్రీ)మే 29, ప్రజల సమస్యలను స్థానికంగానే స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "ఒక నెల – – ఒక గ్రామం –– నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా ఆచంట నియోజకవర్గంలోని వాసవి పెనుగొండలో శుక్రవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షత వహించగా, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు హౌసింగ్ పీడీ జి.పిచ్చయ్య, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి తదితర అధికారులు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఒక్కో నియోజకవర్గంలో నాలుగు శుక్రవారాలు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా, ఆచంట నియోజకవర్గంలో ఇప్పటికే మే 15, మే 22 తేదీలలో రెండు విడతలుగా విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మే 29న మూడవ విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గత రెండు విడతలుగా నిర్వహించిన పీజీఆర్ఎస్ సమావేశాల్లో వరుసగా 212, 229 అర్జీలను స్వీకరించడం జరిగిందని, ఈ రోజు స్వీకరించిన 354 దరఖాస్తులతో కలిపి మొత్తం 795 అర్జీలను స్వీకరించడం జరిగిందని, వీటిలో ఇప్పటి వరకు 133 అర్జీలను పరిష్కరించడం జరిగిందని, మిగతా దరఖాస్తులు వివిధ పరిష్కార దశల్లో ఉన్నాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా, ప్రభుత్వమే వారి వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని వివరించారు. అధికారులు ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని పూర్తిగా చదివి, నాణ్యమైన పరిష్కారం అందించాల్సిన బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే దరఖాస్తులు చేసుకునే పరిస్థితి రాకుండా సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి తీసుకునే కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం కూడా ఒకటి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి అర్జీలు సమర్పించడం ప్రజలకు కొంత ప్రయాసతో కూడుకున్న విషయమని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలోనే పీజీఆర్ఎస్ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. జిల్లా స్థాయి అధికారులందరూ నియోజకవర్గానికి రావడం, స్థానిక అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల సమస్యల పరిష్కారం మరింత వేగవంతంగా, సులభంగా జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు అధికారులకు అభినందనలు తెలిపారు. నూటికి 70 – 80 శాతం పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరుకు, 30% దరఖాస్తులు భూతగాధాలు, వ్యక్తిగత సమస్యలు, కోర్టు పరిధిలో ఉన్నవి వస్తున్నాయని అన్నారు. కోర్టు లిటిగేషన్లో ఉన్న ఫిర్యాదులపై కలుగజేసుకోవద్దు అని హితవు పాల8కారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జిల్లా కలెక్టర్ స్వయంగా వివిధ కౌంటర్ల వద్ద జరుగుతున్న అర్జీల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సావధానంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు కౌంటర్ల వద్దకు వచ్చినప్పుడు వారికి కూర్చునే సౌకర్యం కల్పించి, ప్రాధాన్యతతో సేవలు అందించాలని ఆదేశించారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను తెలియజేయడం విశేషంగా నిలిచింది. ప్రజల స్పందన కార్యక్రమం పట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తాడేరులో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ (సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్) కొరకు స్థలాన్ని సిద్ధంచేసి పనులు వేగవంతం చేయాలి.

భీమవరం: (ఉషశ్రీ)మే 29 జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం తాడేరు గ్రామంలో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కొరకు సమీకరించిన 6.6 ఎకరాల స్థలాని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పనికిరాని ఘన వ్యర్థాలను సేకరించి, వాటిని పర్యావరణానికి హాని కలగకుండా శుద్ధి చేసిన అనంతరం వచ్చిన రద్దును ఉంచే ప్రక్రియ నిర్వహణకు స్థలాన్ని సిద్ధం చేయాలని అన్నారు. స్థలాన్ని వినియోగంలోనికి తెచ్చే విధంగా స్థలాన్ని శుభ్రం చేసి లెవెలింగ్ చేసి, అనంతరం మట్టితో మెరక చేయాలని మండల తహసిల్దార్ రావి రాంబాబును ఆదేశించారు. స్థలానికి సమీపంలో ఉన్న చెరువు నుంచి వచ్చే నీరు స్థలంలోకి చేరి బురదగా ఉండడం వలన దాన్ని పూర్తిగా అరికట్టాలని అన్నారు. పట్టణ పరిధిలో ఏ చెరువులు వద్ద మట్టి అందుబాటులో ఉన్నదో పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రానికి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నీ వర్షాకాలంలోపులోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పబ్లిక్ హెల్త్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కేంద్రం వినియోగంలోనికి వస్తే ఇళ్ల, పరిశ్రమలు మరియు వాణిజ్య ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా విభజించి తడిచెత్తను సేంద్రీయ ఎరువుగా, పొడి చెత్తలో ప్లాస్టిక్, కాగితం, గాజు, ఐరన్ తదితర వస్తువులను వేరుచేయడం జరుగుతుందని అన్నారు. రీసైక్లింగ్ ప్రాసెసింగ్ ద్వారా వ్యర్థాలను కంపోస్ట్ ఎరువుగా మార్చడం, రీసైకిల్ కాని చెత్తను పర్యావరణ నిబంధనల ప్రకారం సురక్షితమైన ల్యాండ్ ఫిల్స్ లో పూడ్చిపెట్టడం జరుగుతుందన్నారు. ఘన వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం మరియు పారవేసే పూర్తి ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు పనులన్నీ పారదర్శకంగా, వేగవంతంగా అన్ని శాఖల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మండల తహసిల్దార్ రావి రమేష్, పబ్లిక్ హెల్త్ డి.ఇ ఆర్.విజయ్, పట్టణ ప్లానింగ్ అధికారి పార్థసారథి, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రీసర్వే పనులు వేగవంతం చేయాలి.. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ)మే 29 జిల్లా జాయింట్ కలెక్టర్ శుక్రవారం జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీసర్వే పురోగతి, పాస్‌బుక్కుల జారీపై సమీక్ష జరిపి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

రీసర్వే పురోగతి: జిల్లాలో ఇప్పటివరకు 263 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వాటిలో 193 గ్రామాల రికార్డులను ఆన్‌లైన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు. మిగిలిన 70 గ్రామాల రికార్డులను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తీవ్రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం చివరి దశలో 30 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతుందని, ఇవి పూర్తికాగానే జిల్లాలో రీసర్వే సంపూర్ణంగా ముగుస్తుందని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. భూయజమానులందరూ సర్వే కార్యక్రమంలో సహకరించాలని ఆయన కోరారు. రైతు సమక్షంలో సర్వే నిర్వహిస్తే అపోహలకు తావు లేకుండా, తప్పిదాలు జరిగే అవకాశం ఉండదని అభిప్రాయపడ్డారు. గ్రౌండ్ ట్రూతింగ్‌లో హాజరయ్యే ప్రతి రైతు యొక్క ఈ-కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు.

పాస్‌బుక్కుల జారీ: షెడ్యూల్ ప్రకారం అర్హులైన భూయజమానులందరికీ పాస్‌బుక్కులు జారీ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పాస్‌బుక్కుల్లో అక్షర దోషాలు గానీ, తప్పుడు వివరాలు గానీ లేకుండా నిర్దోషంగా జారీ చేయాలని తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రీసర్వే ద్వారా భూ రికార్డులను పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

డీజిల్ కోసం క్యూబ్

ఆకివీడు: (ఉషశ్రీ) మే 29 ఆకివీడు పెట్రోల్ బంకులు వద్ద మళ్లీ మొదలైన డీజిల్ కష్టాలు.. రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా పలు ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆక్వా రైతు జనరేటర్ల పై ఆధారపడ్డాడు.. దీంతో జనరేటర్ల డీజిల్ కోసం ఆక్వా రైతులు పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టారు.. విద్యుత్ సరఫరా పునరుద్ధరించినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తాయో లేదో అని భయభ్రాంతుల్లో ఆక్వా రైతులు పీపాల్లో డీజిల్ నింపుకుంటున్నారు.. పెట్రోల్ బంకుల్లో తగినంత డీజిల్ నిల్వ లేకపోవడంతో కొన్ని బంకులు మూసివేశారు.. దీంతో డీజిల్ నిల్వ ఉన్న బంకు వద్ద పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు డీజిల్ కోసం క్యూ కట్టారు..

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎంఈఓ

ఆకివీడు:(ఉషశ్రీ) మే 29 14 సంవత్సరాల లోపు బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆకివీడు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఈస్ట్ పాలెం స్కూలు వద్ద జరుగుతున్న వేసవి వినోదం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం విద్యను బోధిస్తున్నామని తల్లిదండ్రులంతా లక్షల రూపాయల తగలేసుకుని కార్పొరేట్ స్కూల్ వెంట పరిగెట్ట వద్దని హితవు పలికారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో పేద సామాన్య మధ్యతరగతి కుటుంబాల్లో ఉన్న బాలబాలికలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చొరవ తీసుకోవాలని కోరారు. సెలవులు నేపథ్యంలో చిల్డ్రన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమాలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు మేము భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు. చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ బి. కళ్యాణి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సెల్ ఫోన్ లకు బానిసలు అవ్వకుండా వారి దృష్టిని విజ్ఞానం వైపుకు మరలచేలా ఇలాంటి సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆకివీడు ప్రజలంతా ఇలాంటి వేసవి శిబిరాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం వివిధ విభాగాల్లో పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. పిల్లలు తమ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు విక్రమ్ ప్రసంగించగా ఐద్వా నాయకులు జీవి లావణ్య ,చిల్డ్రన్స్ క్లబ్ సభ్యులు బి సంధ్యా, నాగ భవాని, డి చంద్రకళ, స్రవంతి, పార్వతి, బి నాగు తదితరులు నిర్వహణ బాధ్యత చూశారు

భవన నిర్మాణ కార్మికుల కు సంక్షేమ బోర్డు నుండి కొత్త సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

గిద్దలూరు, ఉషశ్రీ. గిద్దలూరు పెయింటర్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు బి శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు గిద్దలూరు మండల కన్వీనర్ బి నర్సింలు పాల్గొని మాట్లాడుతూ భవన్ నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా, 60 సంవత్సరాల నుండిన భవనిర్మాణ కార్మికులకు పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్లు, కార్మికుడికి ప్రమాదవశాత్తు జరుగుతే వైద్యానికి సంక్షేమ బోర్డు నుంచి నిధులు కేటాయించాలని అన్నారు. బోర్డులో కోట్ల రూపాయలు నిధులు ఉన్న భవనిర్మాణ కార్మికులకు కొత్త సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి కొత్త పథకాల అమలు కోసం కార్మికుల ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు. అనంతరం గిద్దలూరు పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా బి శేఖర్ ప్రధాన కార్యదర్శిగా మోష, ట్రెజరర్ గా బాబు ఉపాధ్యక్షులుగా పి రవి ఎస్.కె కాసిం పీరా, సహాయ కార్యదర్శిగా ఏ రఫాల్ , జే ఆబేల్ కమిటీ సభ్యులుగా బి నర్సింలు చెన్నకేశవులు పి కన్నయ్య తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

ఆకివీడులో పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ

ఆకివీడు: (ఉషశ్రీ) మే 29 మైసూర్ దత్త పీఠాధిపతి అవధూత శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 84 జన్మదినోత్సవం సందర్భంగా ఆకివీడు దత్తక్షేత్రంలో శుక్రవారం హెల్మెట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆకివీడు సర్కిల్ పరిధిలో పోలీస్ సిబ్బంది ,మహిళా పోలీసులు, హోంగార్డులకు, డీఎస్పీ చేతుల మీదగా హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కాళీ చరణ్, ఎస్సై హనుమంతు నాగరాజు, దత్తక్షేత్రం ట్రస్ట్ కంబపాటి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు నంద్యాల లక్ష్మీ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాగవత సప్తాహ పారాయణం

నార్పల (ఉష శ్రీ) మే 29 మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ మహాకవి, శ్రీ బమ్మెర పోతన భాగవత భక్త సమాజము భాగవత సప్తాహ పారాయణం దాదాపు వారం రోజులపాటు చదివారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసానాయుడు పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిచి పంటలు బాగా పండాలని గ్రామస్తులందరూ ఆనందంగా జీవించాలని భాగవత సప్తాహ పారాయణం చదివించామని వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు అన్నారు. దాదాపు వారం రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ భాగవత సప్తాహ పారాయణం చదివారన్నారు. భాగవత సప్తాహ పారాయణం చదివిన ప్రతి ఒక్కరికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఏడు రోజులపాటు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు భాగవత సప్తాహ పారాయణం చదివారు. చివరి రోజు అయిన ఈ రోజు దేవతా మూర్తులను పలు ఆలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. భాగవత సప్తాహ పారాయణం చివరి రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ వెంకటరమణ, అలం వెంకటనారాయణ, కొనంకి నాయుడు, మందల జనార్ధన గ్రామం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిమ్మమ్మ మర్రిమాను ను సందర్శించిన ఎమ్మెల్యే కందికుంట, ఈషా ఫౌండేషన్ సభ్యులు

నంబులపూలకుంట (ఉష శ్రీ) మే 29 మండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను ను శుక్రవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మరియు ఈషా ఫౌండేషన్ సభ్యులు సందర్శించారు. తిమ్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనుల గురించి చాలా తీసి పలు సూచనలు ఇచ్చారు. ఈషా విగ్రహం ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని ఎమ్మెల్యేతో పాటు పరిశీలించారు. శివరాత్రి పండుగా సందర్భంగా కార్యక్రమాలు అత్యంత వైభవం నిర్వహించిన తీరును గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్ర నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లోని ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి

అనంతపురం (ఉష శ్రీ) మే 29 జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పంపించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా ఇంచార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నెడ్ క్యాప్, జాతీయ రహదారులు, రైల్వే, సోలార్ ప్రాజెక్టులు, ఏపీఐఐసీ, సంబంధించిన అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్.హెచ్ 544డిలో మిగిలిపోయిన పనులకు సంబంధించిన భూసేకరణ, రైల్వే, సోలార్ ప్రాజెక్టులు, ఏపీఐఐసీ, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేసి పంపించాలన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీలలో సిపేజ్ ట్యాంక్ ప్లాంట్ లకి సంబంధించిన నివేదికను ఆయా మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడి పంపించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓని ఆదేశించారు. మాజీ సైనికులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, ఎన్.హెచ్ పిడి తరుణ్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహసీల్దార్లు, నెడ్ క్యాప్, రైల్వే, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కదిరి రెవెన్యూ శాఖకు సవాల్‌గా మారిన సర్వే నెం.83 అక్రమాలు..!

కదిరి (ఉష శ్రీ) మే 29 కదిరి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 83లో ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాల వ్యవహారం రోజురోజుకు నియోజకవర్గం వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు మాటలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీగా అక్రమాలు జరిగాయని మీడియా ముందు హడావుడి చేసిన అధికారులు, పత్రికల్లో కథనాలు -- టీవీల్లో ప్రసారాలు వచ్చిన తర్వాత మాత్రం పూర్తిగా చల్లబడిపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని స్థానికులు మండిపడుతున్నారు. "చర్యలు తప్పవు" అంటూ ప్రకటించిన అధికారులు ఇప్పటివరకు ఒక్క కబ్జాదారుడిపైనా కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఒక సెంటు ప్రభుత్వ భూమిని కూడా కాపాడలేని పరిస్థితిలో కదిరి రెవెన్యూ శాఖ ఉందా..? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. కబ్జాదారులతో కొంతమంది అధికారుల లాలూచీ కారణంగానే చర్యలు ఆలస్యం అవుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రెవెన్యూ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. సర్వే నెంబర్ 83 కబ్జాదారులు అధికార యంత్రాంగానికే సవాల్ విసురుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యేక విచారణ చేపట్టి, అక్రమ కబ్జాలను తొలగించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దిశా ప్రణాళికలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



భీమవరం:ఉష శ్రీ మే 29 నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దిశా ప్రణాళిక (జశీఅర్ఙబవఅఎ౦ ఎఙం౦అశీఅ ౹ాశ్రీఖఅ)లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన ఫలితాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నియోజకవర్గ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలో ప్రతి పనిని నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా సిఎస్ఆర్ నిధుల ద్వారా చేపడుతున్న వైద్య పరికరాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, పనుల్లో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య, విద్య, మౌలిక సదుపాయాల రంగాల్లో చేపడుతున్న పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా ఉండాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల అమలులో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అలాగే "బడిపిలుస్తుంది" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెంచాలని తెలిపారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ కార్యక్రమంపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బిఎల్వోలను సమన్వయం చేస్తూ వందశాతం మ్యాపింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో సాగేందుకు ఓటర్ల జాబితా సక్రమంగా ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో సీపీవో కె.శివ పార్వతి, సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ శ్రీనివాసరావు, డ్వామా పిడి డాక్టర్ కె సి హెచ్ అప్పారావు డిఎంహెచ్ఓ డా.జి.గీతాబాయి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎ.శ్రీనివాసరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి (ఉష శ్రీ) మే 29 కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాలో మాదక ద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్-కార్డ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాత కేసుల్లోని నిందితులపై నిరంతరం నిఘా ఉంచి, వారిని బైండోవర్ చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో యువతను మత్తుపదార్థాలకు దూరం చేయడమే లక్ష్యంగా పోలీస్ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇకపై క్షేత్రస్థాయిలో అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్లను ఉపయోగించనున్నారు. ఈ కిట్ల ద్వారా ఒక వ్యక్తి గత ఒక నెల లోపు ఎప్పుడైనా డ్రగ్స్ తీసుకున్నట్లయితే, వారి శాంపిల్స్ ఆధారంగా చాలా సులభంగా మరియు ఖచ్చితంగా నిర్ధారణ అవుతుంది. కాలేజీలు, రద్దీ ప్రాంతాలు, మరియు అనుమానాస్పద ప్రదేశాలలో ప్రత్యేక బృందాలు ఈ కిట్లతో తనిఖీలు చేపట్టనున్నాయి. మత్తుపదార్థాల రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, డీపీఈఓ గోవింద నాయక్, ఏఈఎస్ నరసింహులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు అది "మెగా స్కామ్, మెగా దోపిడీ

మదనపల్లె అంబేద్కర్ సర్కిల్ దగ్గర నిరసనలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నిప్పులు

మదనపల్లె (ఉష శ్రీ) మే 29 కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ ప్రకటించిన "దగా డీఎస్సీ"కి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మదనపల్లెలో శనివారం భారీ నిరసన వ్యక్తమైంది. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి లోకం, నిరుద్యోగ యువత ఉప్పెనలా తరలివచ్చారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్నది డీఎస్సీ పరీక్ష కాదు, అదొక పెద్ద కుంభకోణం. 3 లక్షల 36 వేల మంది నిరుద్యోగులు పరీక్ష రాస్తే, కనీసం మెరిట్ లిస్టులు కూడా బయటపెట్టకుండా, నేరుగా ఫోన్లకు ఎస్ఎంఎస్ లు పంపడం వెనుక ఉన్న కుట్ర ఏంటి? అర్ధరాత్రి వేళ డేటాబేస్ నుండి ప్రతిభావంతులైన అభ్యర్థుల వివరాలను ఎందుకు డిలీట్ చేశారు? 'సెలెక్టెడ్' అని మెసేజ్ పంపి, ఆ తర్వాత మార్కులు మార్చేయడం వెనుక ఏ శక్తులు ఉన్నాయి?" అని నిలదీశారు. అంతేకాకుండా, డీఎస్సీ ప్రశ్నపత్రాల తయారీ బాధ్యతలను ఒక ప్రైవేట్ కాంట్రాక్టు ఉద్యోగికి అప్పగించడం, ఆ ఉద్యోగి జిల్లా టాపర్‌గా, జోన్-2 ర్యాంకర్‌గా నిలవడం చూస్తుంటే పేపర్ లీక్ ముందే జరిగిందని స్పష్టమవుతోందన్నారు. ఒక్కో పోస్టును రూ. 15 లక్షలకు బేరాలు కుదుర్చుకున్న ఆడియోలు బయటకొచ్చినా సీఎం చంద్రబాబు నాయుడు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. "ఇది మెగా డీఎస్సీనా? లేక మెగా దోపిడీనా?" అని నిప్పులు చెరిగారు. అనంతరం వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కిషోర్ దాస్ మాట్లాడుతూ ఈ డీఎస్సీ స్కామ్‌లో అసలు మైదానంలోనే అడుగుపెట్టని వాళ్లకు ఫేక్ స్పోర్ట్స్ సర్టిఫికెట్లు సృష్టించి టీచర్ పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. మూడు పోస్టులకు అర్హత సాధించిన అభ్యర్థికి కేవలం ఒక్క పోస్టుకే కాల్ లెటర్ పంపి దాదాపు 4 వేల మంది ఉన్నత ఉద్యోగ అవకాశాలను దారుణంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉన్నత పోస్టులు ఇవ్వాలి" అని హైకోర్టు స్పష్టంగా ఆదేశించినా, కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసే అహంకారం ఈ ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వచ్చింది? అని ప్రశ్నించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ విషయాన్ని కోర్టుకు చెప్పకుండా, తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసి న్యాయవ్యవస్థనే మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేసిన ఈ డీఎస్సీ స్కామ్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐ తో విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమా? లేక నిజాలు బయటపడతాయనే భయమా? అని సవాల్ విసిరారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి లోకేష్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, లేదంటే నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలల్లో ఈ కూటమి ప్రభుత్వం మాడిపోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ భరత్ , మదనపల్లి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు అశోక్ రాయల్, రాష్ట్ర కార్యదర్శి హేమంత్ తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షులు అభిలాష్ రెడ్డి, పీలేరు నియోజకవర్గం అధ్యక్షు లోకనాథం, జిల్లా సెక్రటరీ పూర్ణచంద్ర, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గిరీష్ , సీనియర్ విద్యార్థి విభాగం, ద్వారకనాథ్ రెడ్డి, పీలేరు భువనేశ్వర్ రెడ్డి , లోకనాథ్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు పీలేరు చిన్న , నిమ్మలపల్లి మండల అధ్యక్షులు ప్రశాంత్, జిల్లా కార్యదర్శి ఆఫ్రిత్, సీనియర్ విద్యార్థి విభాగం నాయకులు షేక్ మౌలాలి, కొండ వెంకటరమణారెడ్డి, రావూరి హరికృష్ణ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ అభినందనీయుడు.. కానీ..!

- రిజర్వేషన్స్ కు సంబంధించి కూటమి పార్టీలు లేఖలు ఇచ్చాయా?
- 24 గంటలలోగా స్పష్టత ఇవ్వాలని తెలుగు శక్తి డిమాండ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పై తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్

విశాఖపట్నం, ఉష శ్రీ: మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలో దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి మించిన ఎవరూ లేరని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఇదే విషయమై శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బి.వి.రామ్ మాట్లాడుతూ.. మహిళలకు ఆస్తిలో 50% వాటా హక్కు కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఇప్పుడు తాజాగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షుడు నారా లోకేష్ మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా తాతకు తగ్గ మనవడుగా గుర్తింపు పొందారు అన్నారు. ఇదే అంశమై తెలుగు శక్తి కూడా హర్షం వ్యక్తం చేస్తూ.. నారా లోకేష్ కు కూడా అభినందనలు తెలియజేస్తోందన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల 33శాతం రిజర్వేషన్స్ పై అనుమానం ఉందన్నారు. కూటమిలో అంతర్భాగమైన జనసేన, భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్స్ అంశంపై శానుకూలంగా ఉన్నాయో లేదో తెలియడం లేదన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పీ.వీ.మాధవ్ లేఖలు ఇచ్చారో లేదో స్పష్టత లేదన్నారు. ఒకవేళ రిజర్వేషన్స్ పై ఆ రెండు పార్టీలు లేఖ ఇచ్చినట్టయితే ఆ విషయాన్ని ప్రకటించాల్సి ఉందన్నారు. లేదా మంత్రి లోకేష్ అయినా ప్రకటన చేయాలన్నారు. 33 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కొందరు మహిళలు తనకు ఫోన్ చేసి రిజర్వేషన్లు సాధ్యం అయ్యే పనేనా? అని ప్రశ్నించారని అన్నారు. అందుకే తాను మీడియా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. ఏది ఏమైనా తనతో పాటు అనేక మందిలో ఉత్పన్నమైన అనుమానాలను కూటమి ప్రభుత్వంలో.. కీలకమైన లోకేష్ లేదా పవన్ కళ్యాణ్, పీ.వీ.మాధవ్ నివృత్తి

చేయాలని రామ్ డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి నోట జూనియర్ ఎన్టీఆర్ మాట : ఎన్టీఆర్ వారసుడు జూనియర్ ఎన్టీఆర్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా భవిష్యత్ లో జూనియర్ ఎన్టీఆర్ అవుతారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ అన్నారు. ఇదే మాటను తాను కొద్ది రోజుల క్రితమే చెప్పానని ప్రస్తావించారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ, పెద్దడ రమణ, సన్ మూర్తి, కే.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దారపనేని

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి అంకురార్పణ, భజన కార్యక్రమం, గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం కళ్యాణ మహోత్సవంలో కళ్యాణ పీటల మీద బొడ్డు రవికుమార్ శ్రీమతి వాణి దంపతులు కళ్యాణాన్ని వేద పండితులు విఠపు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. సీతారామ కళ్యాణ నిర్వహకులు దారపనేని ని దుశ్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో బొడ్డు పెద్దదానమయ్య, చెనికల పెదమాల కొండయ్య (పెద్దాయన) బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రవి (బెంగళూరు) బొడ్డు చిన్నదానమయ్య, బొడ్డు తిరుపతిరావు, చెనికల వెంకటేశ్వరరావు (బచ్చ) నాగం నాగరాజు, మానం వెంగళరావు, మానం వెంగళరావు (రెడ్డి) మాధవ, తదితర జంగాలపల్లి గ్రామస్తులు పాల్గొని సీతారాములను దర్శించుకుని సీతారాముల కృపకు పాత్రులు అయినారు.

మోపాడు రిజర్వాయర్ వద్ద ముమ్మరంగా జంగిల్ క్లియరెన్స్ పనులు పరిశీలించిన చుంచు, మోరబోయిన

ఉష శ్రీ పామురు ప్రతినిధి రజియాసయ్యద్ : ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పామూరు మండలంలోని చారిత్రాత్మక మోపాడు రిజర్వాయర్ పరిసరాల్లో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ వెంకాంబోయిన నరసింహారావు అధికారులు జంగిల్ క్లియరెన్స్ పనులను ముమ్మరం చేశారు. ఏపుగా పెరిగిన తుప్పలు, చెత్తను తొలగించడం ద్వారా ప్రాజెక్టు కట్ట పటిష్టత, భద్రతకు పెద్దపీట వేయడంతో పాటు రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా నిర్వహణ లేక మోపాడు రిజర్వాయర్ కట్ట, దానిదిగువ ప్రాంతాలు, కాలువల పరిసరాలు పొదలతో నిండిపోయాయి. దీనివల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలగడమే కాక, కట్టకు లీకేజీలు వచ్చే ప్రమాదం ఉండేది. దీనిని నివారించడానికి నీటిపారుదలశాఖ ఇరిగేషన్ అధికారులఆధ్వర్యంలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి జంగిల్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేశారు. ప్రాజెక్ట్ కట్టను ప్రతిష్ట పరచడం వరద వృద్ధి సమయంలో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ పనుల ద్వారా భవిష్యత్తులో ఏర్పడే వర్షాలు, వరదల సమయంలో సమీప గ్రామాలకు ఎలాంటి ముప్పు లేకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఏళ్ల తరబడి పూడిక, చెట్లతో నిండిన ప్రాజెక్టును క్లీన్ చేస్తుండడం పై ఆయ కట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పనుల వల్ల తమ భూములకు సాగునీరు సక్రమంగా అందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తూ కనిగిరి ఎమ్మెల్యే డా " ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి రైతులు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోర బోయిన నరసింహారావు, ఇరిగేషన్ అధికారి ప్రసాదు పాల్గొన్నారు.

బెస్త కాలనీలో కాటన్ సెర్చ్ చేసిన పోలీసులు

ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 29) నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, కావలి డిఎస్పి వెంకటరమణ ఆదేశాల మేరకు సీతారామపురంలోని బెస్త కాలనీలో ఉదయగిరి సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో సుమారు 40 మంది పోలీసుల బృందం శుక్రవారం కాటన్ సెర్చ్ నిర్వహించారు.బెస్త కాలనీలో ప్రతి ఇంటిని సోదా చేసి సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సీఐ వెంకట్రావు విలేకరులతో మాట్లాడుతూ... సీతారామపురంలోని బెస్త కాలనీ లోకి ఇతర ప్రాంతాల నుండి కొత్త వ్యక్తులు వస్తూ వెళుతున్నారని అంతే కాకుండా బెస్తకాలనిలోని కొందరు యువకులు గాంజాకు అలవాటు పడుతున్నారని సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, కావలి డిఎస్పి వెంకటరమణ ఆదేశాల ప్రకారం బెస్త కాలనీలోని సుమారు 120 నివాసాలలో సోదాలు నిర్వహించి అనుమానితుల వివరాలను సేకరించామని, సరైన పత్రాలు లేని సుమారు 20 ద్విచక్ర వాహనాలను, 4 నాలుగు చక్రాల వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వాహనదారులు సరైన పత్రాలను చూపిస్తే వాహనాలను అప్పగిస్తామన్నారు. అంతేకాకుండా కావలి నుండి సీతారామపురం వరకు ఉన్న 167 బిజీ జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ సూచనలు, రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటిస్తూ సీట్ బెల్ట్, హెల్మెట్లను ధరించాలని ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించామన్నారు. జాతీయ రహదారులపై లేదా ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 112 కి గాని పోలీస్ స్టేషన్ కు గాని సమాచారం అందించి బాధితుల ప్రాణాలను కాపాడడంలో ప్రజలు ముందుకు రావాలన్నారు. గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, నిర్భయ చట్టం పై గ్రామ పెద్దల సమక్షంలో యువతకు మహిళలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం, ఉదయగిరి ,దుత్తలూరు, వరికుంటపాడు ఎస్ఐ లు వెంకట రాజేష్,మహేంద్ర, శ్రీనివాసులు, ఆదిలక్ష్మి,మధు సూధన్ ,సిబ్బంది పాల్గొన్నారు .

"మహానాడు "ను విజయవంతం చేసిన కార్యకర్తలకు, మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన : బొల్లా నరసింహారావు



ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు మండలంలోని ఘనంగా జరిగిన మహానాడు కార్యక్రమం చారిత్రక విజయం సాధించిందని, దీనిని విజయవంతం చేసేందుకు అహర్నిశలు శ్రమించిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు మరియు మహిళా సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మహానాడులో కార్యకర్తలు,నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పార్టీపై తమకున్న ఆదరణను, నమ్మకాన్ని మరోసారి చాటి చెప్పారని ఆయన కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను, నాయకుల సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో కార్యకర్తల కృషి మరువలేనిదని, వారి పట్టుదలే ఈ కార్యక్రమం ఇంతటి ఘన విజయం సాధించడానికి కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమానికి ఇలాగే విజయవంతం చేసి, పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ మహానాడు విజయంతో మండలంలో పార్టీ శ్రేణుల్లో నూత నొత్తేజం వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఎల్లప్పుడు ముందు ఉంటదని మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు స్పష్టం చేశారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" లో గంటా

భీమునిపట్నం/ఆనందపురం, ఉష శ్రీ: గ్రామాల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ప్రారంభించిన "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన రెండో విడత "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార యంత్రాంగమే ప్రజల దగ్గరకు వచ్చి సమస్యలకు పరిష్కారం చూపించడమనేది అరుదైన విషయమన్నారు. ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నప్పటికీ దూరంగా ఉన్న కలెక్టరేట్ కు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. మరోవైపు ప్రజా ఫిర్యాదులను అత్యధికంగా ఆయా ప్రభుత్వ విభాగాలకు పంపి బాధ్యత తీరిపోయిందనే ఆలోచన సరి కాదని అభిప్రాయపడ్డారు. సమస్యలపై మరింత శ్రద్ధ కేంద్రీకరించడానికి, శాశ్వత పరిష్కారానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారాలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్ లు అర్జీలు స్వీకరించారు. ఎమ్మార్వో శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, గండ్రెడ్డి సోమినాయుడు, మహంతి శివాజీ, ఎర్ర రాజు, సూరాల సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులు మెచ్చుకునేలా ఆలయ అభివృద్ధి: గంటా

భీమునిపట్నం, ఉష శ్రీ: భక్తులు మెచ్చుకునేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ట్రస్టు బోర్డు సభ్యులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. జీవీఎంసీ 2 వ వార్డు సంగివలస శ్రీ పోలమాంబ, కొత్త అమ్మవారి (మూడు గుళ్లు) ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులతో శుక్రవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాదాలకు దూరంగా ఉంటూ పదవులకు వన్నె తెచ్చేలా పనిచేయాలని తెలియజేశారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఆదాయాన్ని పెంచడం ద్వారా ఆలయ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ట్రస్టు బోర్డు సభ్యులుగా సారిపల్లి శ్రీను, నాలం నాగేశ్వరరావు, బర్ల సూర్యనారాయణ, కోనాడ గుణ లక్ష్మి, చెన్నా పార్వతి, బసవ రాజేశ్వరి, ఎర్రవరపు శంకర్రావు, అయ్యల సోమయాజుల ఆదిత్య, కోరాడ శంకర్రావు, ఊడికల లక్ష్మీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిలో సారిపల్లి శ్రీనును ఆలయ చైర్మన్ గా ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోవింద్, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జీరు సత్యం, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, దండి వెంకటేష్, బర్ల రామసూరి, కొప్పల కృష్ణ, పాసి నర్సింగరావు, పొట్నూరు రాము, పాసి త్రినాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీ విజయానికి నాంది : చిన్న శ్రీను

భీమునిపట్నం/ఆనందపురం, ఉష శ్రీ: బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీ విజయానికి నాంది అని నియోజకవర్గం వైకాపా ఇంచార్జి మజ్జి శ్రీనివాస రావు అన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ప్రతి బూత్‌ను పార్టీకి అండగా నిలిచే శక్తివంతమైన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆనందపురం మండలం పెద్దిపాలెం చెన్నై కన్వెన్షన్‌లో 361 మంది బూత్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం, మరియు 'సర్' ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తలే ప్రతి ఓటరుతో మమేకమై పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, ఎన్నికల్లో గెలుపు బూత్ స్థాయి నిర్వహణపై ఆధారపడి ఉంటుంది" అని పేర్కొన్నారు. అలాగే సర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా మజ్జి సిరమ్మ, విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హర్ష వర్ధన్ రెడ్డి, బూత్ స్థాయి ఏజెంట్లు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మహిళా ప్రజాప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆర్ పి పేట హై స్కూల్లో కిక్ బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం

విశాఖపట్నం : మే 29, ఉష శ్రీ. విశాఖ పశ్చిమ నియోజకవర్గం స్థానిక 56వ వార్డు పరిధి కంచరపాలెం ఆర్ పి వేట ఉన్నత పాఠశాల నందు శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలు మేరకు జోనల్ కమిషనర్ హైమావతి పర్యవేక్షణలో అల్ ఇండియా ఎన్సీంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, టైగర్ కిక్ బాక్సింగ్ కౌన్సిల్ అసోసియేషన్ సీనియర్ మాస్టర్ గుండి జానకి రాము ఆధ్వర్యంలో జీవీఎంసీ వారి ఉచిత కిక్ బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరము నిర్వహించ బడుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కిక్ బాక్సింగ్ లో శిక్షణ నేర్చుకుంటున్న 25 మంది విద్యార్థినీ,విద్యార్థులకు జీవీఎంసీ వారు పంపిణీ చేస్తున్న (డైట్) బిస్కెట్ ప్యాకెట్, ఉడికించిన కోడిగుడ్డు,పప్పు చెక్కీలు పిల్లలకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ కార్తీక్ యాదవ్, సచివాలయం సెక్రటర్లు అంజిబాబు, వంటకుల పవన్ కుమార్, సచివాలయం శానిటరీ సెక్రెటరీ నళిని,అసిస్టెంట్ కోచ్ లు బంగారి భరత్, గుండి యశోద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాజపాలో బారీగా చేరికలు

బాజపాలో చేరిన సీనియర్ జర్నలిస్ట్ రాపేటి సునీల్ కుమార్

విశాఖపట్నం, మే 29, ఉష శ్రీ. విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు సమక్షంలో పార్టీలో చేరిన సీనియర్ జర్నలిస్టు (విశాఖ జనభేరి ధినపత్రిక ఎడిటర్) రాపేటి సునీల్ కుమార్. వారికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఇరవై సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక నియోజకవర్గం నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ఆహ్వానం మేరకు పార్టీలో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు పరశురామరాజు , గాజువాక ఇంచార్జ్ కేఎన్ఆర్ సూచనల మేరకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో సునీల్ భార్య రాపేటి ఉదయలక్ష్మి, కుమారుడు రాపేటి కీర్తన్ చంద్ర, మరో జర్నలిస్టు యాల్ల అనిల్ కుమార్, సామాజిక కార్యకర్తలు ఆర్ ఎస్. శ్రీకాంత్, ఆర్ ఎస్. దివ్య వాణి, నంబారి సాయి, తదితరులు ఉన్నారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు పార్టీలో చేరిన సునీల్ కుమార్ అనిల్ తదితరులకు అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి బాజపాలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.

కట్టకింద పల్లి లో ఉపాధి హామీ పనుల తనిఖీ : కూలీలకు మెరుగైన సౌకర్యం కల్పించాలి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు మండలంలోని పడమర కట్ట కింద పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారంకనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా పడమర కటకిందపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనితీరును, పని ప్రదేశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో టెంట్లు, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. చేపడుతున్న అభివృద్ధి పనులలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని, పేద కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

'బడి పిలుస్తోంది' అవగాహన ర్యాలీ

భీమునిపట్నం,ఉష శ్రీ: ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థులను చేర్చుకునే నిమిత్తం 'బడి పిలుస్తోంది' పేరిట అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలశ్రీఖ అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులు, పాఠశాలలో చేరే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సదుపాయాలను ఈ ర్యాలీ లో వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఈ ఏడాది 10 వ తరగతి పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమం లో జీవిఎంసీ ప్రత్యేక అధికారి, జెడ్ సి విజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ నరసింహారావు, ఎంఈఓ శివరాణి, ఎంపీపీ వాసురాజు, ప్రభుత్వ హై స్కూల్ హెచ్ ఎం రమణ, ప్రభుత్వ పాఠశాలల క్లస్టర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో పరిపాలన

- గ్రామాలకే చేరువవుతున్న జిల్లా పాలన
- ఒక రోజు – ఒక నియోజకవర్గం కార్యక్రమం లో కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

పార్వతీపురం / గరుగుబిల్లి,ఉష శ్రీ జ.ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి మే 29 : జిల్లా ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. శుక్రవారం "ఒక రోజు -- ఒక నియోజకవర్గం" కార్యక్రమంలో భాగంగా గరుగుబిల్లి మండలం సీతారాంపురం గ్రామంలో పర్యటించి కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో కలసి ప్రజల నుండి వినతులను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తాగునీటి సౌకర్యాలు, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, భూ వివాదాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న కలెక్టర్, ప్రభుత్వ విప్ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా వాటి పరిష్కారం మరింత వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్న ఆయన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రభత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించిన సీతారామపురం గ్రామస్తులకు, అలాగే స్థానిక నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తలపెట్టి విజయవంతం చేసినందుకు సీతారామపురం గ్రామ పెద్దలకు, యువతకు, మహిళలకు మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి నాయుడు,డైరెక్టర్ అంబటి రాంబాబు,డైరెక్టర్ అక్కేన మధు,సీనియర్ నాయకుడు మర్రాపు పురుషోత్తమ నాయుడు,మారడాన తవిటి నాయుడు,మాజీ ఎంపిపి ఉరిటీ రామరావు,శ్రీనివాసరావు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ/వార్డుబాటే కాంగ్రెస్ గెలుపు బాటకు నాంది

- పార్వతీపురం మున్సిపాలిటీ లో 11, 12 వార్డుల్లో వార్డు బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ
- వార్డుల్లో సమస్యల పట్ల పోరు బాట సాగిస్తాం
- ఎస్.ఐ.ఆర్. పై అప్రమత్తంగా ఉండాలి
- డిసిసి జిల్లా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన డిసిసి వంగల దాలి నాయుడు

పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జ.ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి మే29:- భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గ్రామ /వార్డు బాట కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి గెలుపు బాట కావాలని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామ /వార్డు బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శుక్రవారం పార్వతీపురం మున్సిపాలిటీలోని 11, 12 వార్డుల్లోని మేదర వీధి, గంటా వీధి, ఇందిరా కాలనీలలో వార్డు బాట కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజకవర్గం తాత్కాలిక కోఆర్డినేటర్ బాతా దిలీప్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన జిల్లా కమిటీ వైస్ చైర్మన్ పత్తిక లక్ష్మయ్య, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కోలాకిరణ్ కుమార్, ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బంకురు ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గొట్టాపు రేణుక, పట్టణ మహిళా అధ్యక్షురాలు బసవ సుందర, యువజన అధ్యక్షులు గొర్లి ధనంజయ, కురుపాం నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలక సంపత్ కుమార్, యువజన మహిళ అధ్యక్షురాలు వారణాసి గౌతమి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పల్లి చంద్రకళ, పార్వతీపురం నియోజకవర్గం తాత్కాలిక కోఆర్డినేటర్ బాతా దిలీప్ కుమార్, సాలూరు కోఆర్డినేటర్ గేదెల రామకృష్ణ, కురుపాం నియోజకవర్గ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు, కురుపాం మండల అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్, గుమ్మలక్ష్మీపురం మండల అధ్యక్షులు కోలక జైరాం, కిసాన్ సెల్ అధ్యక్షులు ముంజేటి అప్పలనాయుడు, వీరఘట్టం మండల అధ్యక్షులు వెన్నెల సురేష్ తదితరులు పాల్గొని వార్డు బాట కార్యక్రమంలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి పార్వతీపురాన్ని రక్షించాలని కోరారు. పార్వతీపురం మున్సిపాలిటీ నివేదిస్తున్న సమస్యలన్నింటిని కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పరిష్కరించగలదన్నారు. నిస్వార్థమైన యువత, మేధావులు, రిటైర్డ్ అధికారులు రా నన్ను మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున 36 వార్డుల్లో పోటీ చేస్తారన్నారు. వారందరినీ ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పార్వతీపురం మున్సిపాలిటీ ని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల కంటే ముందుండేలా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గ్రామ/ వార్డు బాట కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరుబాట సాగిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు చెప్పండి సాధించి తీరుతాం అన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు గంట వీధిలోని మురుగు కాలువపై పలకలు వేయించాలని కోరారు. కొన్నేళ్లుగా సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను, పాలకులను కోరినా ఫలితం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే ఇంట్లో రాబరీ అంటే సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ పార్వతీపురం మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో త్వరలో జిల్లాలో జరగనున్న ఎస్ ఐ ఆర్ పై కాంగ్రెస్ శ్రేణులంతా అప్రమత్తం కావాలని డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు పిలుపునిచ్చారు. గిరిజన, హరిజన, బడుగు బలహీన వర్గాల మైనార్టీలకు చెందిన కాంగ్రెస్ ఓటు బ్యాంకును కాపాడుకోవాలని అన్నారు. దీనికి బి. ఎల్. ఎ. 2 బాధ్యతలు కీలకమన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ పై బి ఎల్ ఏ- 1, బిఎల్ఎ -2 నియామకంపై శిక్షణను ఇచ్చారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు వారి వారి నియోజకవర్గాలు, మండలాలు, పంచాయతీలు, గ్రామాలలో సమస్యలను జిల్లా ఇంటి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని అధిగమించేందుకు చర్చించి దిశా నిర్దేశం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని చాటుకునేలా ప్రతి నాయకుడు కార్యకర్త శ్రమించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశించినట్లు కమిటీకి డిసిసి తెలిపారు. జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు మున్సిపాలిటీలతోపాటు 15 మండలాలలో ఆయా పంచాయతీలలో గ్రామ /వార్డు బాట కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ : కూలీలకు మెరుగైన సౌకర్యం కల్పించాలి : గుంటుపల్లి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ ఒంగోలు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరు మండలంలోని నర్ర మారెళ్ళ, చెంచు రెడ్డి పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం 10వ క్లస్టర్ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా నర్ర మారెళ్ళ, చెంచు రెడ్డిపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనితీరును, పని ప్రదేశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో టెంట్లు, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. చేపడుతున్న అభివృద్ధి పనులలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని, పేద కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా పాఠశాలల నిర్వహణపై చర్యలు తీసుకోవాలి– ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ముందస్తు ప్రవేశాల ప్రచారాలు, అధిక ఫీజుల వసూళ్లపై డీఈఓ కార్యాలయం వద్ద నిరసన

అనంతపురం (ఉష శ్రీ) మే 29 ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రవేశాల ప్రచారాలు నిర్వహిస్తున్న ఏరా ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న బీఎస్ ఇంటర్నేషనల్ పాఠశాలను సీజ్ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయుడు, ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులు ముందస్తు ప్రవేశాల ప్రచారాలు నిర్వహించరాదని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ఏరా ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గ కేంద్రాల్లో ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి బహిరంగ ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తమకు ప్రవేశాలు నిర్వహించేందుకు అనుమతులు ఉన్నాయని పాఠశాల యాజమాన్యం బహిరంగంగా ప్రకటిస్తోందని, దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే లక్షల రూపాయల ఫీజులు, వేల రూపాయల పుస్తకాల పేరుతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న బీఎస్ ఇంటర్నేషనల్ పాఠశాలకు సరైన అనుమతులు లేకపోయినా, ఇంటర్నేషనల్ పాఠశాల పేరుతో భారీ ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రవేశాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఎల్‌కేజీ తరగతికే రూ.1.80 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ఫీజులను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రయత్నిస్తుంటే, జిల్లాలోని విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు విమర్శించారు. వెంటనే విచారణ జరిపి ఏరా ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవడంతో పాటు బీఎస్ ఇంటర్నేషనల్ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నగర అధ్యక్షుడు మంజునాథ్, నాయకులు నాని, బాబ్జాన్, సుశ్రీత్, తేజ, హరి, అఫాన్, దినేష్, భాను పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జూన్ 9వ తేదీన నవోదయ-2 అంశంపై ప్రత్యేక సమీక్ష సమావేశం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు (ఉష శ్రీ) మే 29 చిత్తూరు జిల్లా అవకాశాల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నాటుసారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న "నవోదయం 2.0" కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత కుమార్ మాట్లాడుతూ జిల్లాను నాటు సారా రహితంగా మార్చడమే నవోదయం -2.0 ప్రధాన లక్ష్యమనీ పేర్కొన్నారు, క్షేత్రస్థాయి అధికారులు సమన్వంతో పని చేయాలని నాటు సారా నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, తమిళనాడు రాష్ట్ర సరిహద్దు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులలో గట్టి భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసారాను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, నాటుసారా వ్యాపారాన్ని మానుకున్న 119 మందిని గుర్తించినట్లు సమావేశంలో వెల్లడించారు. వీరికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో భాగంగా బ్యాంకుల ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు మంజూరు చేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచనలు జారీ చేశారు. అలాగే సంబంధిత ఆబ్కారీ అధికారులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారులకు త్వరితగతిన ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మద్య నిషేధ మరియు ఆబ్కారీ అధికారి ఎస్. శ్రీనివాస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చిత్తూరు అర్బన్ ఎం. రవి, చిత్తూరు రూరల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ. పురుషోత్తం, కార్వేటినగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి. శిరీష దేవి, పుంగనూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. సురేష్ రెడ్డి, కుప్పం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ. నాగరాజు మరియు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్, చిత్తూరు జిల్లాలోని సంబంధింత అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులందరూ పాల్గొన్నారు.

రహదారి భద్రతా నిబంధనలు పక్కాగా అమలు చేయాలి: జిల్లా

పుట్టపర్తి (ఉష శ్రీ) మే 29 జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, భద్రతా చర్యలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో ఎస్పీ ఎస్. సతీష్ , జిల్లా రవాణా అధికారి కరుణసాగర్ రెడ్డిలతో కలిసి రహదారి భద్రతపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే-44 పరిధిలోని కియా ఫ్యాక్టరీ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా, కియా యాజమాన్యం నుండి ఎలాంటి సహకారం, అభివృద్ధి పనులు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. హరిపురం క్రాస్, అమ్మవారిపల్లి, పుట్టపర్తి క్రాస్, దుద్దెబండ క్రాస్, గుట్టూరు క్రాస్ వద్ద తక్షణమే రంబుల్ స్ట్రిప్స్, రోడ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి. దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయం, లింగారెడ్డిపల్లి క్రాస్ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున అక్కడ రంబుల్ స్ట్రిప్స్, సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట వాహనదారుల అప్రమత్తత కోసం డెలినేటర్స్ ఇన్‌స్టాల్ చేయాలన్నారు. రహదారి భద్రతా పనులకు అవసరమైన చోట సీఎస్ఆర్ నిధులను ఉపయోగించుకోవాలని సూచించారు. పెనుకొండ - మడకశిర రోడ్డులోని పాఠశాలల పరిసరాల్లో స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఇసుక, కంకర లోడుతో నిర్లక్ష్యంగా వెళ్లే టిప్పర్లపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని రవాణా, పోలీస్ శాఖలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రహదారులను నిరంతరం పర్యవేక్షించేందుకు పోలీస్, రవాణా, జాతీయ రహదారుల శాఖల సిబ్బందితో కూడిన "ప్రత్యేక టాస్క్ ఫోర్స్" ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, పంచాయతీ రాజ్, రోడ్స్ ఆ బిల్డింగ్స్, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కలిసి ఆలయంలో ఆహారాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి (సంధ్యవేళ సాయంకాలం) మే 29 పట్టణంలోని ప్రసిద్ధ శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అన్నదాన కేంద్రాన్ని సందర్శించి, భక్తులకు వడ్డిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, వంట ఏర్పాట్లను పరిశీలించారు. అన్నదాన కేంద్రంలో భక్తులకు అందిస్తున్న ఆహార పదార్థాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తిగా ప్రసాద భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, కూర్చునే సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నదాన కేంద్రంలో భక్తులతో కలిసి సాధారణంగా కూర్చుని భోజనం చేశారు. ఎమ్మెల్యే తమతో కలిసి భోజనం చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ సంప్రదాయాల్లో భక్తుల సేవకు అన్నదానం పవిత్రమైన కార్యక్రమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం, దేవస్థానం కలిసి కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు అనుమతులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి ఉష శ్రీ మే 29 జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన అన్ని రకాల అనుమతులను నిబంధనల ప్రకారం నిర్దేశిత కాలపరిమితిలోగా వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల పురోగతిపై సమీక్షించారు. ఒప్పందాలు చేసుకున్న పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌డీపీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. నెడ్‌క్యాప్ ద్వారా జిల్లాలో చేపడుతున్న సౌరశక్తి (సోలార్) ఉత్పత్తి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించారు. ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో కలిసి పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై చర్చించి, నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీ ఎంఎస్ఎంఈ ఈడీపీ/ఐడీపీ 2024-29 పాలసీ కింద దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలకు రాయితీలను (సబ్సిడీలు) మంజూరు చేశారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సమావేశంలో జీఎం డీఐసీ నాగరాజు, జెడ్ఎం ఏపీఐఐసీ నాగముని, ఏపీఐఐసీ ప్రతినిధి శ్రీమతి శశికళ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ , సిల్క్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హరికృష్ణ , హ్యాండ్లూమ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా బి.హరికృష్ణ నియామకం

శింగనమల (ఉష శ్రీ) మే 29 శింగనమల నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు బి.హరికృష్ణకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా ఆయనను నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకంపై హరికృష్ణ ఆనందం వ్యక్తం చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించేందుకు సహకరించిన సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి,బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హరికృష్ణ పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, యువత ప్రోత్సాహానికి పెద్దపీట వేస్తోందని ఆయన అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

మెగా డీఎస్సీపై వైఎస్సార్సీయూ నిరసన

అనంతపురం ఉష శ్రీ మే 29 కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ పూర్తిగా అవ్యవస్థలు, అనుమానాలకు కేంద్రబిందువుగా మారిందని ఆరోపిస్తూ వైఎస్సార్సీయూ ఆధ్వర్యంలో అనంతపురం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఉరితాడులతో నిరసన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్ర రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గందరగోళం, అభ్యర్థుల ఆరోపణలు, ప్రశ్నాపత్రాల లీకేజీ అనుమానాలు, సాంకేతిక సమస్యలపై కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. "మెగా డీఎస్సీ" పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని, యువత భవిష్యత్తుతో ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన నాయకులు, డీఎస్సీ అభ్యర్థుల్లో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని కోరారు. సమస్యలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర వివరణ ఇవ్వాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సీఆర్పీ విల్వనాదం

బంగారుపాళ్యం (ఉష శ్రీ) మే 29 మండలంలోని ఎగువ రాగిమానుపెంట క్లస్టర్ పరిధిలోని రాగిమానుపెంట, కొదలమడుగు, కీరమంద, బండ్లదొడ్డి గ్రామాలలో మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరావు, రమేష్ బాబు ఆదేశంతో సిఆర్పి విల్వనాధం వారి ఆధ్వర్యంలో (ఎన్రోల్మెంట్ డ్రైవ్) విద్యార్థుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ బడులలో చదివిన పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినీలు, జిల్లాలోనే టాపర్గా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు తెలియజేశారు. విద్యార్థులు అందరు ప్రభుత్వ బడులలోనే చేరాలని పిల్లల భవిష్యత్ బాగుండాలంటే ప్రభుత్వ బడిలోనే చదవాలని సూచించారు. అలాగే క్లస్టర్ పరిధిలోని సుమారు 20 మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు, వెంకటరమణ, హేమలత, బుగ్గయ్య, పల్లవి, జెరూష, రమణయ్య, గౌతమీ స్వరాజ్య కుమారి, గణపతి లు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN